quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 204 | బుధవారం, ఏప్రిల్ 17 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

### గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు

# ప్రత్యేక కార్యాచరణ

**- గల్ఫ్ రైతుబీమా తరహాలో 5 లక్షల సాయం**

**- గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం**

**- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సిఎం రేవంత్ హామీ**



**హైదరాబాద్,ఏప్రిల్16క్విక్ టుడే :** గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయి ంచినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుం బాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్ఆ ర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు. 'గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనా లు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్య యనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని మిగతా 4లో...

### తొలిదశ పోలింగ్‌కు

# ఇసి కసరత్తు

**- 19న పలు రాష్ట్రాల్లో 102 స్థానాలకు పోలింగ్**



**న్యూఢిల్లీ,ఏప్రిల్16క్విక్ టుడే :** తొలిదశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19వ తేదీ తొలి దశ పోలింగ్ జరగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు సీఈసీ సర్వం సిద్ధం చేస్తుంది. తొలిదశలో ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు...ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అసోంల్లో పోలింగ్ జరగనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ల్లో సైతం ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. ఇక తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగబోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటిలో 8 స్థానాలు.. షహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజనూర్, నగినా, మొరాదాబాద్, రామ్‌పూర్, పిలిభిత్ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. అలాగే పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 స్థానాలు ఉన్నాయి. వాటిలో ఈ దశలో 3.. కుచ్ బిహార్, జల్పాయిగురి, అలీపుర్‌దార్స్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగు మిగతా 4లో...

# 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

**- అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ**

**- ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3 వరకు స్వీకరణ**

**హైదరాబాద్,ఏప్రిల్16క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం అంటే ఏప్రిల్ 18వ తేదీన విడులకానుందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ వెల్లడించారు. ఆ రోజే నుంచే ఎంపీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు.మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నామినేషన్ వేసే అభ్య ర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులు బహిర ంగంగానే ప్రకటన చేసుకోవాలని ఈ సంద ర్భంగా సూచించారు. పోటీ చేసే అభ్యర్థి ఖచ్చి తంగా 25 ఏళ్లు నిండిన వారై ఉండాలన్నారు. అయితే నామినేషన్లు దాఖలుకు సమయం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. మిగతా 4లో...

### తెలంగాణలో

# అనూహ్య ఫలితాలు

**- 8 సీట్లు కాంగ్రెస్ గెల్చుకునే అవకాశం**

**- 6 సీట్లతో సత్తా చాటనున్న బిజెపి**

**- కేవలం 2 సీట్లకే పరిమితం కానున్న బిఆర్ఎస్**

**- హైదరాబాద్ సీటును మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ**

**- ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్16క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రచారపర్వం ఊపందుకుంది. పార్టీల కు అతీతంగా సీట్లు ఖరారైన అభ్యర్థులం తా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీల తరఫు న ప్రధాన నేతలు కూడా విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కెఇటిరా తదితరులు ప్రచారంలో దూసుకు పోతున్నారు. ముఖ్యంగా తెలంగాణ బరిలో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం కొనసాగిస్తు న్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఎక్కువ స్థానాలు గెలుచేది తామంటే తామంటూ ఏ పార్టీకి ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ ఆసక్తికరమైన ఫలితాలను మంగళవారం వెలువరించింది. తెలంగాణలో 17 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఇక బీజేపీ 6 స్థానాలను కైవశం చేసుకోనుందని అంచనా వేసింది. ఇక మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయని విశ్లేషించింది. హైదరాబాద్ మిగతా 4లో...

### రేవంత్ బిజెపిలో చేరడం

# ఖాయం

**- పార్లమెంట్‌లో రెండు సీట్లు కూడా అనుమానమే**

**- ఈ ప్రభుత్వం ఏడాది ఉంటే మహా ఎక్కువ**

**- జనం తిరగబడడంతోనే సిఎంలో వణుకుడు మొదలు**

**- అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడడం ఖాయం**

**- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి**

**- జహీరాబాద్, మెదక్ సమావేశంలో కెసిఆర్ వ్యాఖ్యలు**



**సంగారెడ్డి,ఏప్రిల్16క్విక్ టుడే :** ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో కలిసే అవకాశం ఉందని కేసీఆర్ అన్నారు. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్ని ఆలోచించి ఓటు వేయాలి. మన కండ్ల ముందే మనల్ని మోసం చేస్తుంటే.. మళ్లా వారికే సద్ది కడితే, ఓట్లు వేస్తే ఆగమవుతాం. సంగమేశ్వర, బసవేశ్వర పూర్తి కావాలన్నా, కరెంట్ మంచిగా రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. కాంగ్రెస్ గెలిచిందని మాకు ఓర్వలేని తనం ఏం లేదు. వారు కూడా ఐదేండ్లు ఉండాలి. అప్పుడే నల్లదేందో తెల్లదేందో తెలుస్తది. కానీ ఈ సీఎం మాటలు చూస్తుంటే, సభల్లో మిగతా 4లో...



### చలిచీమల వలె

# కాంగ్రెస్‌ను చంపండి

**- ఇచ్చిన హామీలపై అధికార పార్టీని నిలదీయండి**

**- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఆదిలాబాద్,ఏప్రిల్16క్విక్ టుడే :** చలిచమీలు కలిసి బలమైన సర్పాన్ని ఎలా చంపుతాయో.. అదే పద్ధతుల్లో ఈ కాంగ్రెస్ అనే విషసర్పాన్ని గులాబీ జెండా కప్పుకున్న చలి చీమలే చావుదెబ్బ కొడుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత మంది నాయకులు బీఆర్ఎస్‌ను వీడారని కేటీఆర్ పేర్కొన్నారు. ముధోల్, నిర్మల్, కాగజ్‌నగర్‌లో పెద్ద నాయకులు పోయారు. అధికారం రాగానే మా వద్దకు వచ్చారు. అధికారం పోగానే మళ్లీ మిగతా 4లో...

### సివిల్స్ ఫలితాలు

# విడుదల

**- మూడో ర్యాంక్‌తో సత్తా చాటిన అనన్యారెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్16క్విక్ టుడే :** యూపీఎస్సీ విడుదల చేసిన సివిల్స్ తుది ఫలితాల్లో మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్య రెడ్డి సత్తా చాటారు. తొలి ప్రయ త్నంలోనే తన అసాధారణ ప్రతిభతో మూడో ర్యాంకు సాధించారు. పదో తర గతి వరకు మిగతా 4లో...

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

### సమీక్షలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



**హైదరాబాద్,ఏప్రిల్16క్విక్ టుడే :** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలను పురస్కరిం చుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి మంగళవారం మిగతా 4లో...

# మైనర్ బాలిక అత్యాచారం

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**
**తొమ్మిది రోజులుగా న్యాయం కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న బాలిక తల్లి**
**- తన కూతురుని అత్యాచారం చేసిన యువకుడిపై ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడం లేదంటూ ఆవేదన**
**- పెద్దమనుషులతో మాట్లాడుకోమని పోలీసులు ఉచిత సలహాలు ఇస్తున్నారంటూ ఆరోపణ**




చెన్నూర్, ఏప్రిల్ 16. క్విక్ టుడే న్యూస్:

చెన్నూరు పట్టణానికి చెందిన పాతర్ల కార్తీక్ అనే యువకుడు మైనరు అయిన తన పదిహేడేళ్ల కూతురుపై అత్యాచారానికి పాల్పడగా, న్యాయం కోసం తొమ్మిది రోజులుగా చెన్నూరు పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్నా చెన్నూరు సీఐ తమను పట్టించుకోవడం లేదంటూ కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ఈరవేణి వసంత అనే మహిళ చెన్నూరు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసింది. గత కొద్దిరోజుల క్రితం తమ బంధువుల పెళ్లి నిమిత్తం చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీకి రాగా, అదే ప్రాంతానికి చెందిన పాతర్ల కార్తీక్ తన కూతురుపై అఘాత్యానికి పాల్పడగా తన సోదరుడైన శ్యామ్ కార్తీక్ కుటుంబ సభ్యులపై దాడి సైతం చేసాడని, మరుసటి రోజు నుండి తన కూతురుని అత్యాచారం చేసిన కార్తీక్ పై పిర్యాదు చేస్తే చెన్నూరు సీఐ తమను పట్టించుకోకుండా పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని, అందుకు తాము అంగీకరించకపోగా, తమ పిర్యాదును స్వీకరించడం లేదని వసంత ఆవేదన వ్యక్తం చేసారు. మైనరు బాలికపై అత్యాచారాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నప్పటికీ చెన్నూరు పోలీస్ స్టేషన్ మాత్రం అందుకు విరుద్ధంగా ఉంటూ, అఘాత్యాలకి పాల్పడిన వారికే కొమ్ము కాస్తూ, తమకు అన్యాయం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి అభం శుభం తెలియని తన కూతురుపై అఘాత్యానికి పాల్పడిన యువకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వసంత కోరారు. ఈ విషయమై జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుని వివరణ కోరగా, ప్రతీ ఆడపిల్లకు పోలీసులు అండగా ఉంటారని, అత్యాచారానికి గురైన మైనరు తరపు వారు ఎవరైనా పిర్యాదు చేస్తే, అఘాయిత్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని
# అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :**



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకోరుతూ మంగళవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కనివినీ ఎరుగని రీతిలో మెజార్టీ ఇచ్చి గెలిపించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని గుర్తు చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించినట్టయితే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు ఎక్కువ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కష్టపడ్డారో ఇప్పుడు కూడా కష్టపడి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు.




# శ్రీరామ నవమికి పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

పినపాక, ఏప్రిల్ 16, క్విక్ టు డే న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శ్రీరామనవమి సందర్భంగా జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి బందోబస్తు విధులకు హాజరయ్యే సిబ్బందితో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమకు కేటాయించిన విధులను గురించి వారికి స్పష్టంగా వివరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. శ్రీ రామ నవమి కి హాజరైన పోలీసు అధికారులు,సిబ్బందికి కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ సమయస్ఫూర్తితో నడుచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# కాంగ్రెస్ పార్టీకి కవచం లాంటివారు మాదిగలు

**ఎస్సీ సెల్ జిల్లా నాయకులు జయకుమార్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 16. (క్విక్ టుడే ) :** కాంగ్రెస్ పార్టీకి కవచం మాదిగలు అని ఎస్సీ సెల్ జిల్లా నాయకులు జయకుమార్ వెల్లడించారు. మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిన్నజరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ బి సి డి వర్గీకరణకు మద్దతు తెలుపుతూ మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారని,అందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్థామని అన్నారు.నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని లక్ష ఓట్ల మెజారిటీ తో గెలిపిస్తామని అన్నారు ఈ విలేకర్ల లో తొలకొప్పుల గిరి కత్తుల కోటి, కతుల సైదులు నాంపల్లి సైదులు జానీ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ పై అవగాహన

**గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్సై యాకన్న**



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ యాకన్న పోలిస్ సిబ్బంది ఆధ్వర్యంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలపై అవగహన కల్పించారు. యాదాద్రి జిల్లాలో పలు చోట్ల దొంగతనాలు జరిగాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తేలిపారు. ఎండాకాలం డాబలమిద ఆరుబయట పడుకునే వారు దోంగలపట్ల జాగ్రతగా ఉండి ఎవరు అయిన అపరిచిత వ్యక్తులు అవుపడితే పోలిస్ లకు సమాచారం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది సత్యనారాయణ రేడ్డి, సైదులు, వసంతరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుండాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో బుధవారం శ్రీ సీతారాములు కల్యాణం నిర్వహించనున్నట్లు గుండాల భక్త జనమండలి సభ్యులు తెలిపారు. ఉదయం 10:30 నిమిషాలకు అభిజిత్ లగ్నం నందు అయోధ్య పురాదీషుడు దశరథ మహారాజు గారి జ్యేష్ఠ పుత్రుడు జగత్పాలకుడు శ్రీరామచంద్రమూర్తికి నిధుల నగర చక్రవర్తి జనక మహారాజు గారి ప్రియ పుత్రిక జగన్మాత జానకి దేవి నీ ఇచ్చి మన గోపాలస్వామి రామాలయం నందున అత్యున్నత వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్ణయించినారు. కావున తాము కుటుంబం బంధు మిత్ర సమేతంగా వచ్చి కనులారా కళ్యాణం వీక్షించి తీర్థప్రసాదాలు సేకరించగలరని కోరుచున్నామని తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కోరారు.

## భక్తులు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు

**దేవాదాయ శాఖ అధికారి.హనుమంతరావు**

**పినపాక, ఏప్రిల్ 16, క్విక్ టు డే న్యూస్ :** ఈ నెల 17వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల టికెట్లు భక్తుల సౌకర్యార్థం https://bhadraditemple.telangana.gov.in వెబ్సైట్ నందు అందుబాటులో ఉంచినట్లు సమాచార పౌర సంబ ంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. భక్తులు ఆన్లైన్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసి స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ దాతలకు 7500 గోత్రనామాలు కూడా చదవడం జరు గుతుందని మరియు స్వామి వారి వస్త్రాలు,



తలంబ్రాలు కూడా ఇవ్వడం జరుగుతు ందన్నారు. 2 వేలు, ఒక వేయి మరియు 300 వందల టికెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భక్తులు ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసి కళ్యాణ వైభవం వీక్షించాలని, భక్తులకు సెక్టార్ల లో మంచినీరు, మజ్జిగ ఉచిత పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సెక్టార్ లో చలువ పందిళ్లు ఏర్పాటుతో పాటు ఫాన్స్, కూలర్స్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# సర్క్యులర్ 1334 ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి : దండెంపల్లి సత్తయ్య**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 16.(క్విక్ టుడే ) :** అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు నష్టం కలిగించే సర్క్యులర్ 1334 వెంటనే ఉపసంహరించుకోవాలని, గత సంవత్సరం లో చేసిన సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ ప్రాజెక్టు కార్యదర్శి కే.సముద్రమ్మ లు డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ బాసిద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గతంలో అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు 2 లక్షలు ఆయాకు 1 లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను యధావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చాయన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం 1334 ఐసిడిఎస్ సర్క్యులర్ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి 65 సంవత్సరాలు నిండిన టీచర్లు,ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందని అన్నారు.సంవత్సరాల తరబడి ప్రజలకు సేవన అందించినటువంటి వారిని అమాంతరంగా ఇంటికి పంపడం అంటే ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే సర్క్యులర్ 1334 ఉపసంహరించుకొని, టీచర్ కు 2 లక్షలు, హెల్పర్ కు 1లక్ష రూపాయల రిటర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు, పని భారం తగ్గించడం, ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పెన్షన్,



ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొత్త ప్రభుత్వం అంగన్వాడీల కోరికలను పరిశీలించి కొత్త ఉత్తర్వులు ఇవ్వాల్సిన ప్రభుత్వం గతంలో అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు వ్యతిరేకించిన పాత జీవో ఉత్తర్వులనే మళ్లీ ముందుకు తెచ్చి అమలు చేయాలని చూడడం సోషనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల మనోభావాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆర్థికంగా నష్టం కలిగించే విధమైన చర్యలు చేపడుతూ ఏకపక్షంగా, వేగవంతంగా ముందుకు పోతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు పరచకపోవడమే కాకుండా, గత ప్రభుత్వ హామీలను కూడా అమలు చేయకుండా అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, సర్క్యులర్ 1334 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివొజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు పాదూరి లక్ష్మీ,యల్ రాజేశ్వరి , తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 19న చలో భువనగిరి

**ప్రజానాయకుడు జహంగీర్ నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు పిలుపు**

**గుండాల, క్విక్ టుడే :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 19న భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ప్రజా నాయకుడు యండి జహాంగీర్ నామినేషన్ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు.మంగళవారం గుండాల మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశం పోతర బోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాటూరి బాలరాజు మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడు జహాంగీర్ నామినేషన్ ర్యాలీకి ముఖ్య అతిథిలుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యస్.వీరయ్య జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి యండి అబ్బాస్ తో పాటు రాష్ట్ర నాయకులందరూ హాజరవుతారని తెలిపారు.



ఏప్రిల్ 19న ఉదయం 10గంటలకు భువనగిరికి ప్రజలు స్వచ్ఛం దంగా సకాలంలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుండు వెంకట్ నర్సు మండల కార్య దర్శి మద్దెపురం రాజు ఎండి ఖలీల్ బత్తిని బిక్షం పాల్గొన్నారు.

# చేసేది 12 గంటలు.. 8 గంటల జీతం కూడా ఇవ్వట్లేదు

**సింగరేణి ఉన్నత అధికారులు వెంటనే స్పందించాలి, లేకుంటే ఆందోళన చేపడతాం ఓఆర్ లక్ష్మీనారాయణ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్**

**పినపాక, ఏప్రిల్ 16, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరు సింగరేణి ఓసి టు లో హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కార్మికులను 12 గంటలు శ్రమ చేయిస్తూ... కేవలం ఎనిమిది గంటల వేతనం కూడా చెల్లించడం లేదని, అడిగిన వారి జీతాలలో నెలకు వెయ్యి లేదా రెండు వేల రూపాయల చొప్పున కోత విధిస్తూ, ఇబ్బందుల గురి చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ ,సౌకర్యం లేదని, ఓ,టీ . (ఓవర్ టైం)చేస్తున్న కార్మికులకు అదనపు వేతనం చెల్లించటం లేదని,కనీసం భోజనం వసతి కూడా లేదని ,అడిగిన కార్మికులపై కక్ష సాధింపు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల సమస్యలపై జిఎం.జి సుబ్బారావు కు సమస్యలను మూడు నెలల క్రితం నుండి వివరించినప్పటికీ ఏమాత్రం




స్పందన లేదని ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు . కార్మికుల పట్ల కక్ష సాధింపు కు దిగుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ,యాజమాన్యం తన విధానం మార్చుకోవాలని సూచించారు. కార్మికుల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతి నెల పే స్లిప్పు ఇవ్వకుండా. నెలలో ఐదవ తేదీ లోపు జీతాలు ఇవ్వాల్సి ఉండగా, నెలలో ఎప్పుడు పడితే అప్పుడుజీతాలు చెల్లిస్తూ ఒక్కొక్కరికి, ఒక్కో విధంగా జీతంలో కోత విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అసలు కంపెనీలో లేకుండా కొంతమంది పేర్లను చూపిస్తూ.. వారి వేతనాలను కూడా కంపెనీ వారు కాజేస్తూ కంపెనీకి ఆర్థికంగా నష్టం వచ్చే విధంగా చేస్తున్నారని అన్నారు. ఎండలు విపరీతంగా పెరగడంతో కనీసం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత సింగరేణి అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ,లేకపోతే ఏఐటియుసి,సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ లిమణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు (జి.వి), ఉపాధ్యక్షులు ఆదెర్ల సురేందర్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఐటియుసి) అధ్యక్షులు అవినాష్ ,కార్యదర్శ్శి జావిద్ తదితరులు పాల్గొన్నారు.



# 123 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు

పినపాక, ఏప్రిల్ 16, క్విక్ టు డే న్యూస్ : ఏజీ హెచ్ ఎస్ మణుగూరు హాస్టల్ లో 123 మంది విద్యార్థినీలకు కంటికి సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని నేత్ర వైద్య సహాయకులు, జి సంజీవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ట్రైబల్, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ల ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు ఏప్రిల్ 8 నుండి రాష్ట్రమంతటా తలపెట్టిన కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు కంటి సంబంధిత వ్యాధుల గురించి, అధికారులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలనే ఆదేశాల మేరకు మణుగూరు పట్టణం లోని ఏ జీహెచ్ఎస్ హాస్టల్ విద్యార్థుల కోసం కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో 123 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో ముగ్గురికి దృష్టిలోపం ఉన్నందువల్ల కళ్ళజోళ్ళు వాడాల్సి వస్తుందని పై అధికారులకు తెలియపరచడం జరిగిందని, త్వరలో ముగ్గురికి కళ్ళజోళ్ళు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిభిరం లో డాక్టర్. గోపీలాల్, జి. సంజీవరావు, నేత్ర వైద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, ఆర్ బి ఎస్ కే వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## సివిల్స్ ఫలితాలు విడుదల

మహబూబ్‌నగర్ గీతం హైస్కూల్‌లో చదివిన అనన్య.. ఇంటర్ విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. ఢిల్లీలోని మెరిండా హౌస్ కాలేజీలో డిగ్రీ చదివిన ఆమె ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే ఈ ఘనతను సాధించారు. యూపీఎస్సీ సివిల్స్ తుది ఫలితాలు వచ్చేశాయ్.. తెలుగు అమ్మాయికి మూడో ర్యాంకు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. 'సివిల్స్' పరీక్ష ఎంతో కఠినంతో కూడినది. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలలో ఎదురయ్యే కఠిన సవాళ్లను ఎదుర్కొని నిలవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అలాంటిది తొలి ప్రయత్నంలోనే కోచింగ్ కూడా తీసుకోకుండా దాదాపు సొంత ప్రిపరేషన్‌తోనే సివిల్స్‌లో జాతీయస్థాయిలో మూడో ర్యాంకుతో భళా అనిపించారు అనన్య రెడ్డి.

## గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పెర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబంధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడా నికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోసపోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం

ఆయన వణుకుడు చూస్తుంటే తెలంగాణ జనం తిరగబడ్డదని అర్థమవుతోంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయి. అంతటా అన్ని జిల్లాల్లో కూడా రైతాంగా తిరగబడుతుంది. అందుకే నారాయణపేట సభలో సీఎం భయం చూస్తుంటే ఈ గవర్నమెంట్ ఏడాది కూడా ఉండేటట్టు లేదని మనవి చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో.. ముఖ్యమంత్రే జంప్ కొడుతడో.. ఏమైతదో తెలియని పరిస్థితి. సీఎం ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. అక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటు వేయమని చెబుతుండు. ఏం జరుగుతంది. ఎవరు ఎవరికి బీ టీమ్. ఎవరెవరూ కలిసిపోయారు. ఒక్కసారి ఆలోచన చేయాలి. ఏమరుపాటుగా ఉంటే ఇబ్బంది జరుగుతంది.

## తొలిదశ పోలింగ్‌కు ఇసి కసరత్తు

తుండగా.. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాల్లోని 5 స్థానాలు.. రామ్‌టెక్, నాగ్‌పూర్, బందారా గోండియా, గడ్చిరౌలి, చిమూర్, చంద్రాపూర్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయాలో 2, మిజోరాంలో 1, నాగాలాండ్‌లో 1, సిక్కిం, త్రిపురలలో ఒక్కో లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది. ఉత్తరాఖండ్‌లో 5 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్, జమ్ము, కశ్మీర్‌లో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం 534 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటికి ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19 తేదీతో మొదలై.. ఏడో దశ లేదా చివరిదశ పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తవుతోంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుంది. దీంతో కేంద్రంలో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

## తెలంగాణలో అనూహ్య ఫలితాలు

ఎంపీ స్థానంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా ఖరారైన మాధవిలత చేతిలో ఒవైసీ ఓడిపోయే అవకాశాలు లేకపోలేదని ఇండియా టీవీ - సీఎన్‌ఎక్స్ ఒపీనియన్ పోల్ విశ్లేషించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడ నున్నాయి. ఇక మొత్తం ఏడు దశల్లో జరగనున్న లోక్‌సభ పోల్స్-2024 ఏప్రిల్ 19న తొలి దశతో షురూ కానున్నాయి. మొత్తం 44 రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల పక్రియలో 10.5 లక్షల పోలింగ్ బూత్‌లలో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో బోతున్నారు. ఇందులో 49.7 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న తదుపరి దశలు వరుసగా జరగనున్నాయి.

## చలిచీమల వలె కాంగ్రెస్‌ను చంపండి

పోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పోరాడితే.. పక్కాగా గెలుస్తాం. ఆదిలాబాద్‌లో త్రిముఖ పోటీ ఉంటుంది. బీజేపీ, కాంగ్రెస్‌పై ప్రజలు మంట మీద ఉన్నారు. మొన్న ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. లంబాడా, ఆదివాసీ సోదరులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చుకున్నాం. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకున్నాం. కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అని అంటే దాన్ని ఆచరణలో కేసీఆర్ చేసి చూపించారు. ఇంటింటికి నీళ్లు ఇచ్చారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించారు. హరితహారం పేరుతో జంగల్‌ను కాపాడారు. కుమ్రం భీం ఆశయాలను అలా కేసీఆర్ ముందుకు తీసుకుపోయారు. నాటి ప్రభుత్వాలు కుమ్రం భీంను గుర్తించలేదు, పట్టించుకోలేదు. జోడెన్‌ఘాట్‌లో కుమ్రం భీం స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించి, నిజమైన నివాళులర్పిచాం. కొత్తగా ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు చేసి కుమ్రం బీం పేరు పెట్టి ఆయన ఆశయాలను నెరవేర్చాం అని కేటీఆర్ తెలిపారు.ఆనాడు ఇంద్రవెల్లిలో కాల్పులు జరిపింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అదే ఇంద్రవెల్లికి రేవంత్ రెడ్డి వస్తాడు. సిగ్గు లేకుండా, మాటల్లో నిజాయితీ లేకుండా అమరవీరులకు క్షమాపణ చెప్పకుండా గిరిజనులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.

## లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

సమీక్షించారు. సైబరాబాద్ జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపిలు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేపట్టారు. సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలను పకడ్బద్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు. సైబరాబాద్ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచితాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కిందిస్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బద్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఏప్రిల్ 18న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

**తిరుపతి ఏప్రిల్ 17 న్యూస్**

తిరుమల, 17 ఏప్రిల్ 2024: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన జూలై నెల కోటాను ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు లక్కీడిప్ లో టికెట్లు మంజూరవుతాయి. ఈ టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటికెట్ల కోటాను ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఏప్రిల్ 22న వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన జూలై నెల కోటాను ఏప్రిల్ 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఏప్రిల్ 23న అంగప్రదక్షిణం టోకెను జూలై నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా

శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన జూలై నెల ఆన్ లైన్ కోటాను ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా జూలై నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఏప్రిల్ 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఏప్రిల్ 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలజూలై నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదలతిరుమల, తిరుపతిలలో జూలై నెల గదుల కోటాను ఏప్రిల్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఏప్రిల్ 27న శ్రీవారి సేవ కోటా విడుదలఏప్రిల్ 27న శ్రీవారి సేవ ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. భక్తులు ఈ విషయాలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# బనగానపల్లె వైసీపీ నుంచి మరో కీలక నేత టీడీపీలో చేరిక

**బనగానపల్లె వైసిపి కి మరో కోలుకోలేని దెబ్బ**

**వైసీపీకి భారీ షాక్ ఇస్తూ భారీగా టీడీపీలో చేరిన ఉమ్మడి కర్నూల్ జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు పులి ప్రకాష్ రెడ్డి మరియు అతని అనుచరులు ...**



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16, ( న్యూస్9):** కొలిమిగుండ్ల మండలం గొర్విమానిపల్లిలో జరిగిన చేరికల కార్యక్రమంలొ వైసీపీ సీనియర్ నాయకుడు ఉమ్మడి కర్నూల్ జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు గొర్విమానిపల్లి ప్రస్తుత ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డి గారి మరియు అతని సోదరుడు పులి సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీగా వైసీపీ కీలక నేతలు, ముగ్గురు వార్డుమెంబెర్స్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ పార్టీని వీడి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

చేరిన నాయకులు మాట్లాడుతూ కాటసాని రామిరెడ్డి నమ్మక ద్రోహానికి మారుపేరు, గత ఐదు సవంత్సరాలుగా బనగానపల్లె నియోజకవర్గం లో అభివృద్ధి అనేది లేదు. కాటసాని రామిరెడ్డికి తన కుటుంబం మీద ఉన్న ప్రేమ వైసీపీ కార్యకర్తలు మీద లేదు, బనగానపల్లెలో కాటసాని రామిరెడ్డిని కచ్చితంగా ఒడిస్తాము అని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన సూపర్ 6 పథకాలకు ఆకర్షతులై మరియు బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే బీసీ జనార్దన్ రెడ్డి గారి వలెనే అవుతుంది. బీసీ జనార్దన్ రెడ్డి గారు బనగానపల్లె నియోజకవర్గాన్ని 2014 నుంచి 2019 వరకు 1800 కోట్లతో అభివృద్ధి పరిచ్చారు. ఈ సారి తప్పకుండా బీసీ జనార్దన్ రెడ్డి గారిని గెలిపించుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలొ బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప తర్వాత ఎక్కడా జరగలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని తుంగలోకి తొక్కిందని ఆరోపించారు. వేల మంది నిరుద్యోగులు అభివృద్ధి లేక, పరిశ్రమలు రాక ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగులు గా మిగిలిపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మరియు గౌరవం కల్పిస్తాము అని హామీ ఇచ్చారు బీసీ. ఈ కార్యక్రమంలొ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళు తున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నామా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి. కానీ సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ఈ రెండు పార్టీలకు లేదని గతంలో వీరి పాలనా కాలం తీరు చూస్తే అర్థం చేసుకోవచ్చు

## పేద ప్రజల పుట్టినరోజులు జరిపిస్తున్న నేషనల్ అవార్డు గ్రహీత డాక్టర్ విజయమారుతీ శర్మ



**దమ్మపేట: ఏప్రిల్ 16,**
దమ్మపేట మండలం దమ్మపేట గ్రామం లోని తన ఇంటి వద్ద గల చుట్టు పక్కల గల పేద పిల్లలను త హక్కున చేర్చుకొని స్వంత పిల్లలుగా వాళ్ళ పుట్టిన రోజులను పిల్లల్లో పిల్లవాడయి తన స్వంత ఖర్చులతో పిల్లలందరినీ చేకూర్చి శాస్త్రీయ పద్దతిలో పుట్టిన రోజు వేడుకలు జరుపుతున్నారు. తాను ఎంత ఎదగినా పిల్లలతో ఇలాగే ఉండాలి అంటూ విన్నవిస్తున్న నేషనల్ అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీ విజయమారుతీ శర్మ .....

## ఇన్ఫెక్షన్ కోసం ఖమ్మం హాస్పటల్లో కారం నాగమణి ట్రీట్మెంట్ తీసుకుంటున్న పరిస్థితి తెలుసుకుంటున్న

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కారం జానకి రాముడు



**దమ్మపేట ఏప్రిల్ 16/** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లిజగ్గారం గ్రామానికి చెందిన సోయం రాము - సుమలత దంపతుల చిన్న పాప పుట్టిన మూడు రోజులకే కాళ్లు వాపు రావడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేపించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం చేపిస్తూ వాపు తగ్గటానికి ముంబై నుంచి ప్రత్యేకంగా బ్యాండేజ్ తెప్పించడానికి సహకరించిన ప్రభుత్వ డాక్టర్లు కిరణ్ ,, నవీన్ తో కలసి బ్యాండేజ్ అందిస్తున్న. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కారం జానకి రాముడు అలాగే పార్కలగండి గ్రామానికి చెందిన కారం నాగమణి కి కడుపులో ఇన్ఫెక్షన్ అవ్వగా ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నా వారిని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ఆసుపత్రి డాక్టర్స్ తో మాట్లాడి ఆపరేషన్ చేపిస్తున్న

## ఎర్రం శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి



**సిద్దిపేట :** జిల్లా గజ్వేల్ అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ స్వామి వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళ వారం ఆలేరు నియోజకవర్గం కాచారం ( కైలాస పురం) రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ఎర్రం శ్రీనివాస్ స్వామి దంపతుల పేరుమీద అర్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ ఎర్రం శ్రీనివాస్ స్వామి అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ ప్రజలను భక్తి మార్గం వైపు మల్లె విధంగా పయనిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎర్రం శ్రీనివాస్ స్వామి దంపతులు నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని గజ్వేల్ వాసవి క్లబ్ వారితో శ్రీనివాస్ స్వామి దంపతులకు అందజేయడం జరిగిందని అన్నారు

## శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** ప్రజాసంక్షేమమే పరమావధిగా రామరాజ్య స్థాపనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా సత్యం, ధర్మానికి కట్టుబడి ఉండాలనే సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు శ్రీరామనవమి పండుగ (ఏప్రిల్ 17)ను పురస్కరించుకుని మంత్రి సురేఖ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు ఆచరించి చూపిన జీవన ప్రమాణాలు జీవితంలో మనకు ప్రతి దశలోనూ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సీతారాముల ఆదర్శ జీవితం భారతీయ కుటుంబ ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. అందుకే యుగాలు మారినా సీతారాములను ఆరాధ్య దైవాలుగా కొలుస్తూ, వారి కల్యాణాన్ని కులమతాలకు అతీతంగా వీక్షిస్తారని అన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా రామరాజ్య స్థాపనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. రామరాజ్యం అంటే మతపరమైన రాజ్యం కాదని, ప్రజలే పాలకులైన రాజ్యమని మహాత్మాగాంధీ అన్న మాటలను మంత్రి సురేఖ ఈ సందర్భంగా గుర్తు చేశారు.



అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి వివక్ష, అణచివేతకు గురికాకుండా, అందరికీ సమాన హక్కులు లభిస్తూ, సంతృప్తిగా జీవించే రాజ్యమే రామరాజ్యమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. శ్రీరాముని గుడి లేని ఊరు లేదు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం చేరని గడప లేదని అన్నారు. సీతారాముల కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి సురేఖ ప్రార్థించారు.

## బాలాజీ నగర్ లో రెండు వాహనాలు డీ





**వరంగల్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తు లను హాస్పటల్ కు చేర్పించిన డివిజన్ అధ్యక్షుడు బాలాజీ నగర్ లో మంగళ వారంఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు స్పృహ తప్పిపోగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాశీబుగ్గ ప్రాంతంలోని 14వ డివిజన్ లో ఎనుమాముల మధ్యలో బాలాజీ నగర్ లో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది మంగళవారం బాలాజీ నగర్ లో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని రోడ్డు ప్రమాదం జరిగింది ఒకరు కాశిబుగ్గ నుండి మరొకరు మొగిలిచర్ల నుండి పనుల నిమిత్తం వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానిక ప్రజలు తెలిపారు ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలు మరొకరికి స్పృహ కోల్పోవడం జరిగింది ఆ సమయంలో 14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సంఘటన స్థలాన్ని చేరుకొని తక్షణమే 108 కి కాల్ చేసి క్షేత్రగాత్రులను హాస్పిటల్ పంపించడం జరిగింది.

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



**ఏప్రిల్ 15 వరంగల్ సిటీ**
స్థానిక 33 వ డివిజన్ నందు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రతి ఏటా జరిగే శ్రీరాముల వారి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ తెలియజేశారు భక్తులు ఎండ వేడిమి నుండి తట్టుకునేందుకుగాను చలవ పందిల్లు తాగునీటి ఏర్పాట్లు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు

## పట్వారిగూడెం గ్రామ ప్రజలకు ముందుగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ జారే



**దమ్మపేట: ఏప్రిల్ 16,** దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో రేపు జరగబోవు శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న చెన్నారాయుని సేవ జరుగుతుండగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతారాముల కళ్యాణం



**జూలూరుపాడు , ఏప్రిల్,16:** జూలూరుపాడు మండలంలో నేడు ప్రతి గ్రామంలో సీతారాముల కళ్యాణం జరగనుంది. సీతారాముల కళ్యాణాన్ని కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు వీక్షించాల్సిందే, నిర్వాహకులు సీతారామ కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు సమకూర్చారు. కన్నుల పండుగ గా జరిగే సీతారామ కళ్యాణాన్ని చూసేందుకు భక్త జనులు 10 గంటలకు రామాలయాలనికి చేరుకుంటారు. సీతారాముల కల్యాణ వేడుక 10 గంటల నుండి ప్రారంభం కానుంది.

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎంఎల్ఏ జారే



**దమ్మపేట: ఏప్రిల్ 16,**
దమ్మపేట మండలం దమ్మపేట పట్టణ కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కర రావు అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్లో ట్రీట్మెంట్ తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శిస్తూ హాస్పటల్లో ట్రీట్మెంట్ కోసం తప్పకుండా తన నుంచి సహాయ సహకారాలు ఉంటాయని మీరు అధైర్య పడకుండా జాగ్రత్తగా ఉండాలని భరోసా ఇస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీఐ పార్టీ నియోజకవర్గ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పత్రికా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం మానవాళికాదర్శం





**బైంసా.ఏప్రిల్.16.**
శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరి గల్లీ పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని గుణగణాలను బాల్యం నుంచి అలవర్చుకోవాలని శ్రీ రాముని జీవితం మానవాళికి ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. పలువురు విద్యార్థులు శ్రీరాముడు,సీత,లక్ష్మణ,హనుమాన్ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు డా.నగేష్,గోపాల్ కిషన్, పెండేపు కాశీనాథ్,శివ కుమార్,నూకల సురేష్,జి.రాజేశ్వర్,జి. లక్ష్మణ్,నవీన్, ప్రధాన చర్యలు శ్రీరాముల గంగాధర్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండలంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



**జూలూరుపాడు ఏప్రిల్,16:** జూలూరుపాడు మండలంలో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కోసం కాకర్ల ,దుబ్బ తండా, ముద్దులగూడెం, అనంతారం గ్రామాలలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలుగా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పేదలకు ఉచితంగా బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నది, అంతేకాకుండా గ్రామాల్లో ఈరోజు సిసి రోడ్లు గాని, గ్రామపంచాయతీకి నిధులు గాని, వీధిలైట్లో గాని ,పనికి ఆహారం పథకం కింద కూలీలకు ఇచ్చే నిధులు కానీ మొత్తం కేంద్ర నిధులు తోటే ఈరోజు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి, కేంద్రం ఇచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు ,మోదీ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక చిన్న అవినీతి మచ్చ కూడా లేకుండా నీతివంతమైన పాలన అందిస్తున్న మోడీ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనేకమైన సాధ్యం కానీ వాగ్దానాలు చేసి వంద రోజుల్లో అమలు చేస్తాం అన్న పథకాలను అమలు చేయలేదు, కావున ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి వినోద రావు గెలిపించినట్లయితే, మూడోసారి కూడా మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం బిజెపి ప్రభుత్వం కాబట్టి మన ఖమ్మం పార్లమెంటుకు కూడా అత్యధిక నిధులు తీయటానికి ఆస్కారం ఉంటది ,కావున ప్రజలందరూ కూడా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థిని వినోదరావుని గెలిపించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ప్రజలను కోరినారుఈ కార్యక్రమంలో ఆదివాసి జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురం ప్రసాద్ ,గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు భూక్య రవి, చర్ల రమేష్, కర్నాటి వీరభద్రం, రాచబంటి భాస్కర్ ,కళ్యాణపు వెంకటప్పయ్య ,మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**జూలూరుపాడు ఏప్రిల్,16:** జూలూరుపాడు మండలం, బేతాళపాడు గ్రామానికి చెందిన కిలారి నరసింహారావుకు ,(45) మిర్చి కూలీలు అవసరమై, కూలీల కొరకు తన ఇంటి వద్ద నుండి బయలుదేరి పడమట నర్సాపురం గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యలో రేగళ్ల తండా గ్రామ శివారు వద్ద ఒక ఆటో నరసాపురం నుండి బేతాళపాడు వైపు వస్తుండగా ఆటోను నడుపుతున్న ఆటో డ్రైవర్ తన ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా ,నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి కిలారి నరసింహారావు నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా , నరసింహారావుకు కుడి కాలుకు ,తలకు మరియు ఇతర శరీర భాగాలలో తీవ్ర రక్త గాయాలు అయ్యాయి , నరసింహారావు భార్య తన భర్తను 108 ప్రభుత్వ వాహనం ద్వారా చికిత్స కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం 16 4 20 24న మధ్యాహ్నం 12 గంటల సమయంలో మరణించాడు.తన భర్త మృతికి కారకుడైన భేతాలపాడు గ్రామానికి చెందిన చింతల సాయి గణేష్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలి అని మృతుడి భార్య కిలారి లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బోయినపల్లి తిరుపతిరావు కేసు నమోదు చేసినారు.

## సీతారాముల కల్యాణానికి గ్రామ ప్రజలను ఆహ్వానించిన దేవాలయ చైర్మన్ కొదుమూరి



**జూలూరుపాడు ఏప్రిల్,16:**
శ్రీరామనవమి సందర్భంగా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలోని శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో 17వ తారీఖున జరుగు శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవానికి దేవాలయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు గ్రామ ప్రజలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. కోడుమూరి మాట్లాడుతూ సీతారామస్వామి కళ్యాణానికి అందరూ విచ్చేసి స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కొనసాగుతున్న పోస్ట్ కార్డు

# ఉద్యమం



- సీఎం రేవంత్ రెడ్డి కి రైతుల లేఖలు
- హామీలు అమలు చేయకపోతే గుణపాఠం తప్పదు : రైతులు







సిద్ధిపేట, ఏప్రిల్ 16

రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి సిద్దిపేట రైతులు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం రెండో రోజు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ కి లేఖలు రాశారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నారాయణ రావు పేట మండల కేంద్రం తో పాటు మండలంలోని ఇబ్రహీంపూర్, జక్కాపూర్, సిద్దిపేట రూరల్ మండలంలోని ఇర్కోడ్, తోర్నాల, రావురూకుల, చింతమడక, మాచాపూర్, సీతారాంపల్లి గ్రామాల్లో రైతులు వడ్ల కుప్పల వద్ద కూసుండి సీఎం కు లేఖ రాశారు. ఇప్పటికే నియోజకవర్గంలో పది వేల ఉత్తరాలు రాసి సీఎం కి పోస్ట్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఎంపీఎన్నికల్లో కాంగ్రెస్‌కుగుణపాఠంచెబుతామని రైతులు హెచ్చరించారు.

## శ్రీరామున్ని ప్రతి ఒక్కరూ
# ఆదర్శంగా తీసుకోవాలి

- తన్నీరు హరీశ్ రావు - జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు



సిద్ధిపేట, ఏప్రిల్ 16

ప్రతి ఒక్కరూ శ్రీ రామున్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా ప్రజలందరికి ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ రాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారని గుర్తు చేశారు. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మ సంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని, ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నానాని అన్నారు. శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని, ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.

# మాస్టర్ ట్రైనర్స్ ను విధుల నుండి తొలగించాలి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్, సిద్దిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు
- సిద్దిపేటలో మీడియా సమావేశం



సిద్దిపేట, ఏప్రిల్ 16
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రతి ఎన్నికల్లో మాస్టర్ ట్రైనర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే విధుల నుండి తొలగించాలని సిద్దిపేట డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్, సిద్దిపేట రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం సిద్దిపేట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నాడు కలెక్టర్ గా ఉన్న సమయం నుండి మాస్టర్ ట్రైనర్స్ గా పని చేస్తున్న వారిని ఎన్నికల విధుల నుండి తొలగొంచాలన్నారు. ఈ మాస్టర్ ట్రైనర్స్ బీఆర్ఎస్ కు సహకరించే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా ఎన్నికల అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీసం మహేందర్ యాదవ్, సందబోయిన పర్శరాం, కొరిమి రాజు, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు చురుకుగా ఏర్పాట్లు

### ప్రభుత్వ ప్రకటనతో ఊపిరిపీల్చుకున్న రైతులు - జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ

**హైదరాబాద్:** ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పాటు, సిఎస్ సమీక్షించిన ఆదేశాల మేరకు అధికారులు రంగం సిద్దం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది.

# మోడీ హయాంలో
# నిరుద్యోగ భారతం!



### ఉద్యోగా,ఉపాధి రంగాలపై వేటు
### స్వయం సమృద్ధికి అవకాశాలు మృగ్యం

**న్యూఢిల్లీ:** గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తుడుము కోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవంల ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపు తున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీస్తుందన్నది చాలామంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో
ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారను కోవడం అవివేకం. నల్లధనాన్ని తవ్వితీయడమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. గత 45 ఏళ్ళ కాలంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ ఓ క్రూరమైన జోక్‌గా మిగిలిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంది.

# రామో విగ్రహావాన్ ధర్మః ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు



**అయోధ్య,ఏప్రిల్16:** రామో విగ్రహావాన్ ధర్మః అంటారు. అంటే మూర్తీభవించిన ధర్మ స్వరూపుడు శ్రీరామచంద్రుడు. ఈ గడ్డమీద రాముడుమానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిని మహానుభావుడు అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయం అని చెప్పుకుంటారు. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించి, నడయాడిఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చందప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామ అవతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. రామాయణం లోకాలలో పర్వతాలు, నదులు ఉన్నంత కాలం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆది కవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించుకుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చందప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు.



# కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా

## హిందుత్వకు అనుకూలమన్న భరోసా రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి

**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్దం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్లు ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లూగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో



ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్దాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్ధాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

## విపక్ష పార్టీలవి

# ఓటు బ్యాంకు రాజకీయాలు

**పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించడం అందుకే - పేదల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం**

**పాట్నా,ఏప్రిల్16**: విపక్ష పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం తెలుసుకోవాలని, సీఏఏ అమలు విషయంలో తాను ఎంతమాత్రం భయపడేది లేదని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా బీహార్‌లోని పూర్ణియాలో మంగళవారం నాడు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని, ఆర్జేడీ అధికారంలో ఉన్నప్పుడు అవకతవకల పాలన సాగించిందని అన్నారు. విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను అనుమతిస్తున్నాయని ఆరోపించారు. సీమాంచల్ చాలా సున్నితమైన ప్రాంతం. ఓట్ బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు సీమాంజల్ పూర్ణియా ప్రాంతంలో అక్రమ చొరబాట్లకు అనుమతిస్తూ భద్రతతో రాజీపడుతున్నారు. దేశ భద్రతను గందరగోళంలో పడేసే శక్తుల పట్ల మా ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచుతుందని మీకు భరోసా ఇవ్వదలచుకున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సీఏఏను వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో నేను ఎవరికీ బెదరను, తలవంచేది కూడా లేదని మోదీ స్పష్టం చేశారు. సీమాంచల్, పూర్ణియా అబివృద్ధికి కట్టుబడి తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. దేశంలోని 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని, వారికోసం తమ ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేస్తోందని తెలిపారు. సీమాంచల్ ఏరియాలో వందే భారత్, నమో భారత్ రైళ్ల ద్వారా డపలప్‌మెంటీ కనెక్టివిటీ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక ట్రయిలర్ మాత్రమేనని, ఇప్పుడు సీమాచంల్, బీహార్, యావద్దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తామని భరోసా ఇచ్చారు. కాగా, పూర్ణియాలో లోక్‌సభ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. ఇంతకుముందు ఈ సీటులో గెలిచిన పప్పూ యాదవ్ ఇక్కడ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. ఇటీవలే ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ తమ అభ్యర్థిగా సంతోష్ కుమార్‌ను బీజేపీ నిలబెట్టగా, బీమా భారతిని ఆర్జేడీ నిలబెట్టింది. 40 లోక్‌సభ స్థానాలున్న బీహార్‌లో మొత్తం 7 దశల్లోనూ పోలింగ్ జరుగనుంది.

# ధాన్యం సేకరణలో కూలీలదే కీలక పాత్ర


## ధాన్యం సేకరణకు అధికారుల కసరత్తు

**నిజామాబాద్,ఏప్రిల్ 16:** జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. జిల్లాలో మొత్తం 450 నుంచి కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఈ ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంది. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలుకు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణలోని నిగూఢ రత్నాలు..


## ఈ 8 దర్శనీయ ప్రాంతాలు..!

హైదరాబాద్: కరోనా మహమ్మారి కారణంగా గత రెండేండ్ల నుంచి సరదాగా విహారయాత్రలు, తీర్థయాత్రలు చేసేవాళ్ల సంఖ్య తగ్గిపోయింది. అయితే, ప్రస్తుతం వైరస్ కట్టడి కోసం వ్యాక్సిన్‌లు సమృద్ధిగా అందుబాటులోకి రావడంతో మళ్లీ పర్యటనలు ఊపందుకుంటున్నాయి. కానీ, మునుపటికి ఇప్పటికి ప్రాధాన్యతలు మారాయి. కరోనా భయాల నేపథ్యంలో జనం గతంలోలా సుధూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇష్టపడటంలేదు. దగ్గరి ప్రాంతాలనే ఎంచుకుంటున్నారు. కాబట్టి తెలంగాణలో ఇప్పటికీ చాలామందికి తెలియని రత్నాలవంటి 8 దర్శనీయ ప్రాంతాల గురించి ఇక్కడ తెలియజేస్తున్నాం.



మల్లారం ఫారెస్టులోని 145 కోట్ల ఏండ్ల నాటి అతిపురాతన శిల..

### మల్లారం ఫారెస్ట్



ఇది ఉరుకులు, పరుగుల పట్టణజీవనశైలికి దూరంగా నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది. అనువైన రవాణా సౌకర్యం కూడా కలిగిన ఈ ప్రాంతానికి హైదరాబాద్ నగరం నుంచి కేవలం 200 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఫారెస్ట్ ట్రెక్కులు, ప్రసిద్ధ బౌద్ధ దేవాలయాలు, వ్యూపాయింట్ టవర్ ఇక్కడి ప్రత్యేక ఆకర్షణలు. అంతేగాక వలస పక్షులు, జంతువులు 145 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శిల మనలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్తాయి. ఆదిమకాలపు పరిసరాలు, స్వచ్ఛమైన గాలి, పక్షుల కిలకిలారావాలు మనలను మంత్రముగ్ధులను చేస్తాయి. ప్రకృతి ప్రేమికులకు ఇంతకంటే ఇంకేం కావాలి%ా?

### యెల్లేశ్వరగట్టు ద్వీపం

ఈ చూడచక్కని యెల్లేశ్వరగట్టు ద్వీపం నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్‌లో ఉన్నది. ఈ ద్వీపం మర్మ ద్వీపంగా ప్రసిద్ధి చెందింది. నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్స్ మధ్యలో ఉన్న ఈ ద్వీపం చూపరులను ఆకట్టుకుంటున్నది. చాలాకాలంగా మరుగునపడిన ఈ ద్వీపానికి హైదరాబాద్ నుంచి మూడు గంటల్లో చేరుకోవచ్చు. దూరం 169 కిలోమీటర్లు. ఈ ద్వీప శిఖరానికి బోటు సౌకర్యం ఉంటుంది. అక్కడ ఒకరాత్రి బసచేయడం వర్ణించలేని అనుభూతి. రూ.1500 చెల్లిస్తే మత్స్యకారులు అక్కడికి తీసుకెళ్తారు. రాత్రి బస అక్కర్లేదనుకునేవారు రూ.200 టికెట్‌తో వెళ్లిరావచ్చు.

### జన్నారం ఫారెస్ట్

ప్రకృతి రమణీయమైన ఈ అభయారణ్యాన్ని సందర్శించేందుకు శీతాకాలం అనువైనది. ఇక్కడ అటవీ జీవరాశులను వీక్షించడానికి జీప్ సఫారీల వంటి సౌకర్యాలు ఉంటాయి. అడవుల్లోని అరుదైన జంతువులను చూడటానికి బస వసతి కూడా ఉంటుంది. హైదరాబాద్ నుంచి 290 కి.మీ దూరం, నిర్మల్ నుంచి 80 కి.మీ. దూరం ఉంటుంది. అక్కడి నుంచి 50 కి.మీల దూరంలో కడెం ప్రాజెక్టు ఉంటుంది. కడెం నుంచి మరో మరో 30 కి.మీ.లు ప్రయాణిస్తే జన్నారానికి చేరుకోవచ్చు.

### దేవరకొండ కోట



రాష్ట్రంలో అద్భుతమైన నిర్మాణ సౌందర్యంగల, నిగూఢ రత్నాలు కలిగిన అపురూప కట్టడంగా దేవరకొండ కోటను చెప్పవచ్చు. నల్గొండలోని దేవరకొండ అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ కోట ఉన్నది. కోటలోని ప్రతి మూలలో అక్కడి పాలకుల ధైర్యసాహసాలు, పోరాట పటిమలు, విజయాలకు సంబంధించిన గాథలు కనిపిస్తాయి. ఇవన్నీ సందర్శకులను చారిత్రిక పుటల్లోకి తీసుకెళ్తాయి. ఈ కోటపై నుంచి పరిసరాల్లోని ఏడు కొండలను, భారీ బండరాళ్లను, దట్టమైన అడవిని దర్శించవచ్చు. హైదరాబాద్ నుంచి 117 కిలోమీటర్ల దూరంలో ఈ కోట ఉన్నది. నాగార్జునసాగర్ దారిగుండా మూడు గంటల్లో చేరుకోవచ్చు. నల్లగొండ టౌన్ నుంచి కేవలం గంట సమయం మాత్రమే పడుతుంది.

### నగునూరు కోట

రాష్ట్రంలోని కాకతీయ రాజవంశానికి చెందిన అత్యంత ముఖ్యమైన కోటలలో నగునూరు కోట కూడా ఒకటి. ఈ కోట 12వ, 13వ శతాబ్దాలకు చెందిన పలు ఆలయాలకు నిలయం. కోట లోపల కల్యాణి, చాళుక్య, కాకతీయుల కాలం నాటి అనేక శిథిలమైన దేవాలయాలు ఉన్నాయి. మధ్యయుగకాలంలో ఈ కోట రాజకీయ, మతపరమైన కార్యక్రమాలకు కేంద్రంగా విలసిల్లినదని ఇక్కడ లభించిన శాసనాలను బట్టి తెలుస్తున్నది. ఈ నగునూరు కోట జగిత్యాల పట్టణానికి సమీపంలో ఉన్నది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి 61 కిలోమీటర్ల దూరంలో, జగిత్యాల దాదాపు 11 కి.మీ దూరంలో ఉన్న ఈ కోటకు రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు.

### ఖిలా ఘన్‌పూర్

ఖిలా ఘన్‌పూర్ రాష్ట్రంలోని అత్యంత చారిత్రకత కలిగిన ప్రదేశాలలో ఒకటి. మహబూబ్‌నగర్ సమీపంలో ఉన్న ఈ కోట గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మీరు మీ విలువైన సమయాన్ని ప్రకృతి అందాల నడుమ ప్రశాంతంగా గడుపాలని చూస్తున్నట్లయితే.. తప్పక అన్వేషించాల్సిన ప్రదేశం ఇదే. కింద నుంచి ఈ కోటపైకి వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతుంది. కోటపైకి ఎక్కేసరికి బాగా అలసిపోయినప్పటికీ.. దానిపై నుంచి అందమైన ప్రకృతిని వీక్షించగానే మీ అలసట మటుమాయం అవుతుంది. కోటపై నుంచి ఘన్‌పూర్ చెరువు కడు సుందర దృశ్యంగా కనిపిస్తుంది.

### గౌతమేశ్వరాలయం



మంథనిలోని ఈ గౌతమేశ్వర ఆలయం గొప్ప చారిత్రకమైన పురావస్తు, మతపరమైన ఆధారాలకు సాక్షీభూతంగా నిలిచింది. ఈ ఆలయం వేద అభ్యాసానికి పురాతన ఉదాహరణగా పరిగణించబడుతున్నది. నాడు అందంగా చెక్కబడిన ఈ ఆలయం ఇప్పుడు శిథిలావస్థకు చేరిన గోడలు, చెట్ల పొదలు కమ్మిన శిల్పాలతో శిథిలావస్థలో ఉన్నది.

### పాకాల చెరువు

పాకాల చెరువు క్రీ.శ.1213 నాటిది. ఇది పూర్తిగా ఈ మానవ నిర్మిత సరస్సు. అభయారణ్యం లోపల ఉన్నది. ఈ చెరువు వీక్షణం ఒక కొత్త అనుభూతినిస్తుంది. అక్కడికి చేరుకోగానే మీకు ప్రకృతి రమణీయమైన మలుపుల రోడ్లు, అంతులేని విశాలమైన పచ్చని ప్రదేశాలు, రోడ్‌సైడ్ స్టాల్స్, స్నేహపూర్వక మనుషులు స్వాగతం పలుకుతారు. ఈ చెరువును పూర్తిగా వీక్షించాలంటే రూ.300 ఇచ్చి బోట్‌లో వెళ్లవచ్చు. అక్కడి వెళ్లేవారికి పాకాలలోని హరిత హోటల్‌లో వసతి సౌకర్యం కూడా ఉన్నది. ఈ చెరువుకు చేరుకోవడానికి హైదరాబాద్ నుంచి నాలుగు గంటలు, వరంగల్ నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది.





# పెయింటింగ్ లెహంగా.. కొంచెం వెస్ట్రన్ స్టైల్‌లో..!

వేడుక అయినా అమ్మాయిలకు వెంటనే గుర్తుకు వచ్చేది లెహంగా! పూర్తి సంప్రదాయంగా కాకుండా... కొంచెం వెస్ట్రన్ స్టైల్ కూడా మిక్స్ అవాలని కోరుకుంటారు. అందుకు సరైన ఎంపిక ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తో ముస్తాబు చేసిన ముచ్చటైన లెహంగా!! దినచర్యలో భాగంగా ఉదయాన్నే పూలను సేకరించే చేతులు, అందంగా అలంకరించుకుంటున్న అతివలు, ఆనంద నృత్యకేళీ, అంబారీ యాత్ర... బొమ్మలా కనిపించే అమ్మాయిల లెహంగా పైన రూపుదిద్దుకున్న అందమైన ఈ బొమ్మలు మరింత ఆకర్షణీయంగా చూపులను కొల్లగొడుతున్నాయి. సంప్రదాయ వేడుకలకు, వెస్ట్రన్ గెట్ టు గెదర్‌లకు మరిన్ని వన్నెలను అద్దుతున్నాయి. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో వచ్చిన కొత్త నైపుణ్యాలు, మరిన్ని డిజైన్లు లెహంగాలను మరింత వైభవంగా అలంకరిస్తున్నాయి. ఎంబ్రాయిడరీ–పెయింటింగ్ కాంబినేషన్‌లోనూ వచ్చే డిజైన్లు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.





# రూ.99కే గూగుల్ ప్లే పాస్.. దీని వల్ల ఏంటి ఉపయోగం?

ఈరోజుల్లో స్మార్ట్‌ఫోన్లు వాడనివాళ్లు చాలా తక్కువ. రోజురోజుకూ స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. మన దేశంలో ఆండ్రాయిడ్ ఫోన్లనే ఎక్కువగా జనాలు వాడుతారు. ఎందుకంటే ఆ ఫోన్లే చీప్ అండ్ బెస్ట్. ఐఫోన్ కొనాలంటే వేలకు వేలు వెచ్చించాల్సిందే. ఐఫోన్ ఐవోఎస్‌తో పని చేస్తుంది. ఇతర స్మార్ట్‌ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ ఓఎస్‌తో నడుస్తాయి. ఆండ్రాయిడ్ యాప్స్‌ను గూగుల్ ప్లేస్టోర్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది.అందులో కొన్ని ఫ్రీ యాప్స్ ఉంటాయి. మరికొన్ని ప్రీమియం యాప్స్ ఉంటాయి. ప్రీమియం యాప్స్ కొనుగోలు చేయాలంటే కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మరికొన్ని యాడ్స్ ఫ్రీ యాప్స్ కూడా ఉంటాయి. దానికోసమే.. గూగుల్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. 2019లోనే యూఎస్‌లో ఈ సర్వీస్ అందుబాటులోకి రాగా.. భారత్‌లో తాజాగా ఈ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది.దాన్నే గూగుల్ ప్లే పాస్‌గా పిలుస్తారు. దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి నెల వారీ ప్లాన్స్ ఉంటాయి.. వార్షిక ప్లాన్స్ ఉంటాయి. నెలకు రూ.99 లేదా.. సంవత్సరానికి రూ.889 చెల్లించాల్సి ఉంటుంది. గూగుల్ ప్లే పాస్‌కు సబ్‌స్క్రైబ్ చేసుకున్నాక.. వివిధ యాప్స్, గేమ్స్‌కు కేవలం ఈ పాస్ ఉన్నవాళ్లకే యాక్సెస్ ఉంటుంది. స్పోర్ట్స్, పజిల్స్, యాక్షన్ గేమ్స్ లాంటి వాటి యాక్సెస్ ఉంటుంది. పాపులర్ గేమ్స్ అయిన జంగిల్ అడ్వెంచర్స్, వరల్డ్ క్రికెట్ బ్యాటిల్ 2, మాన్యుమెంట్ వ్యాలీ లాంటి యాప్స్‌ను ఈ పాస్ ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చు.

# కాసులు కురిపిస్తున్న కరివేపాకు

### ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం

### తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభం

### ఒకటిన్నర ఎకరాల్లో కరివేపాకు, కొత్తిమీర, మెంతెం కూర సాగు

### ఆదర్శంగా నిలుస్తున్న జంగం జగదీశ్

**బొంరాస్‌పేట:** తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయొచ్చన్న ఆలోచన తక్కువ మంది రైతుల్లో ఉంటుంది. మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ జంగం జగదీశ్ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ సాగు చేస్తూ లాభాలను గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. జగదీశ్‌కు హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారికి పక్కన రెండున్నర ఎకరాల పొలం ఉన్నది. 2019 మే నెలలో బోరు వేస్తే ఐదు అంగుళాల నీళ్లు పడ్డాయి. సమృద్ధిగా ఉన్న నీటితో రెండున్నర ఎకరాల్లో లాభాలు వచ్చే కరివేపాకు పంటను సాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఏడాది జూలై నెలలో రూ.15 వేలతో 40 కిలోల కరివేపాకు విత్తనాలను కొనుగోలు చేసి 30 గుంటల పొలంలో విత్తాడు. పొలం దున్ని విత్తనాలు వేసే వరకు రూ.50 వేలు ఖర్చయ్యాయి. సంకరజాతి విత్తనాలు కావడంతో ఆరు నెలల తరువాత 2020 జనవరిలో కరివేపాకు చెట్లు పెరిగాయి. జనవరి నుంచి నేటి వరకు కరివేపాకుతో రోజుకు రూ.వెయ్యి సంపాదిస్తున్నాడు. కరివేపాకు రెమ్మలను కట్టలుగా కట్టి తాండూరు, కొడంగల్, పరిగి పట్టణాలకు వెళ్లి రూ.2లకు ఒక కట్ట చొప్పున వ్యాపారులకు అమ్మి వస్తున్నాడు. కరివేపాకుతో ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం వచ్చిందని జగదీశ్ తెలిపాడు. ఒకసారి విత్తనాలను నాటితే 25 సంవత్సరాల వరకు చెట్ల నుంచి కరివేపాకు తీసుకోవచ్చని పేర్కొంటున్నాడు. నీటి వినియోగం కూడా చాలా తక్కువని, వేసవి, చలి కాలంలో పదిహేను రోజులకు ఒకసారి నీళ్లు పెడితే సరిపోతుందని చెప్పాడు. వర్షాకాలంలో కురిసే వర్షంతోనే కరివేపాకు పెరుగుతుందని తెలిపాడు. తరుచూ కలుపు తీస్తూ, పురుగు రాకుండా మందులు పిచికారీ చేస్తూ మొక్కలను జాగ్రత్తగా కాపాడుతున్నానని వివరించాడు.



# లవ్ మ్యారేజి చేసుకోవాలని అనుకుంటున్నారా?

## ఇక్కడి అమ్మాయిల ఓపెన్ ఆఫర్

'మా గ్రామంలోని అందమైన, చలాకీ అమ్మాయిలకు పనిమంతులైన పెండ్లి కొడుకులు కావలెను. మీ నైపుణ్యం, తెలివితేటలు ఉపయోగించి ఇక్కడి అమ్మాయిలను ప్రేమించి పెండ్లి చేసుకునే సదుపాయం కూడా కలదు. ఏదో పేరుకు మాత్రమే ప్రేమిస్తే సరిపోదు.. ఇరుపక్షాలు ఒప్పుకొంటేనే వివాహం. అయితే, ఆ తర్వాత మా గ్రామంలో ఉండేందుకు మాత్రం అబ్బాయిలకు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి' అంటూ ఆ మధ్య ఓ ప్రకటన హోరెత్తింది. ఆసక్తికరంగా ఉంది కదూ! అయితే, చదవండి.



ఉదయం పదింటికి నిద్రలేచి, బెడ్ కాఫీ తాగి, స్నానం చేసి.. ఆ తర్వాత పనులు చూసుకునే రకం కాదు అక్కడి అమ్మాయిలు. కోడి కూతతో మేల్కొంటారు. పలుగూ పార పట్టుకొని పొలానికెళ్తారు. ఉదయమంతా పొలం పనులు చూసుకొని, మధ్యాహ్నం చదువుకుంటారు. సాయంత్రం మళ్లీ చిన్నచిన్న పనులుంటే పూర్తిచేసుకొని చర్చికి వెళ్తారు. 'మదర్ హౌస్'లో తోటి యువతులతో పాటలు పాడుతూ, కథలు చెప్పుకొంటూ సరదాగా కాలక్షేపం చేస్తారు. మంచీచెడ్డ మాట్లాడుకుంటారు. కుటుంబానికి, బంధాలకు, బంధుత్వాలకు చాలా మర్యాద ఇస్తారు. పొలం పనికి వెళ్తారు కదా.. నల్లగా, చామనఛాయతో ఉంటారేమో అనుకోకండి. అప్సరసలకు తీసిపోరు. దేవకన్యలను తలపించే దేహాలు వారివి. ముట్టుకుంటే కందిపోయే రకం. అలాంటి అమ్మాయిలు సరైన జోడీ కోసం వెతుకుతున్నారు. మీరింకా బ్రహ్మచారులా? పెండ్లీడు వచ్చిందా? విదేశీ అమ్మాయిలను ప్రేమించి సంప్రదాయబద్ధంగా పెండ్లి చేసుకునే కోరిక ఉందా? అయితే బ్రెజిల్‌లోని నోయివా డొ కోర్డెరో వెళ్లండి.

### ఇదీ ఆ ఊరి కథ..

బ్రెజిల్‌కు చెందిన మారియా సెన్హోరిన్హా 1891లో ఓ వ్యక్తిని ప్రేమించింది. అయితే అతనికి అప్పుడే పెండ్లి చేసుకునే ఉద్దేశం లేదు. అయినా బలవంతంగా మనువాడింది. ఆ చర్యతో మారియాను బంధువులు, చర్చి పెద్దలు బహిష్కరించారు. డొ కోర్డెరో గ్రామానికి వచ్చింది నోయివా. అక్కడే స్థిరపడింది. అనంతరం పురుషాధిక్యత లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. ఆ ప్రయత్నంలో విజయవంతం అయింది. అయితే, 1940లో వారి విధానాలు నచ్చని ఓ పాస్టర్ అక్కడ ఓ చర్చిని స్థాపించాడు. తర్వాత ఓ సొసైటీని ఏర్పాటుచేశాడు. ఆ గ్రామ మహిళలకు కొన్ని పరిమితులు విధించాడు. వాటివల్ల వారు మరింత పేదవారిగా మారారు. దీంతో ఆ చర్చిని కూలగొట్టి, తమకు నచ్చిన విధంగా మరో చర్చిని నిర్మించారు అక్కడి మహిళలు. తమకంటూ కొన్ని ఆచారాలు, పద్ధతులు, నిబంధనలు పెట్టుకున్నారు. వాటిని అతిక్రమించడానికి వీలు లేదు.

### మూడు షరతులు..

ఇక్కడి అమ్మాయిలను పెండ్లి చేసుకోవాలంటే.. ముఖ్యంగా మూడు షరతులు. ఏ ఒక్కటి అతిక్రమించినా మళ్లీ ఇంటిబాట పట్టాల్సిందే. ఇంతకీ ఆ కండిషన్లు ఏమిటంటే? ఒకటి.. వంట. రెండు.. అంట్లు తోమడం, బట్టలు ఉతకడం. మూడు.. టాయిలెట్ కడగడం. 'ఓసోస్! అదెంత పని. అవన్నీ మాకు వచ్చు కదా' అంటారేమో.. ఆ మూడింటినీ మీ ఒంట్లో సత్తువ ఉన్నంత కాలం చేయాలి. అక్కడి అమ్మాయిలు స్వతంత్రులు. ఏ పనిచేసినా ఆలూమగలు కలిసే చేయాలి. లింగ భేదం ఉండదు. ఏ బాధ్యతైనా సమానంగా పంచుకోవాల్సిందే. అమ్మాయి వంట చేస్తే, అబ్బాయి కూరగాయలు తరగాలి. అబ్బాయి వంట చేస్తే అమ్మాయిలు స్వచ్ఛందంగా కాయగూరలు తరుగుతారు. ఎన్ని బట్టలున్నా ఇద్దరూ కలిసే ఉతకాలి. టాయిలెట్ క్లీనింగ్ బాధ్యత మాత్రం అబ్బాయిలదే. స్వేచ్ఛగా బతకడం వారికి పుట్టుకతో వచ్చిన హక్కు. అలా అని విశృంఖలత్వం ఉండదు. ఎవరికి ఎవరూ యజమాని కాదు. మరొకరికి బానిసలు కానేకారు. సమానత్వం వారి నినాదం.

### శ్రమైక జీవనం..

నోయివా డొ కోర్డెరో గ్రామంలోని అమ్మాయిలు స్వేచ్ఛాజీవులు. వారి జీవన విధానంఆసక్తికరం. అక్కడ ఏ అమ్మాయి ఇల్లు కట్టుకోవాలనుకున్నా.. మిగతావారంతా ఆ పనిలో పాల్గొంటారు. వ్యవసాయమే వీరి జీవనాధారం. పొలంలో తలో పనిచేస్తారు. పంట పండించడం మొదలు, ఫలసాయాన్ని 60 మైళ్ల దూరంలోని మార్కెట్‌కు తరలించడం వరకూ ఒకరికొకరు సాయపడుతుంటారు. ఉపాధి కోసం సొంత వ్యాపారాలూ ప్రారంభించారు. అయినా సరే, వేకువజామునే లేచి పొలాలకు వెళ్తారు. స్వీట్‌కార్న్, మిరియాలు, బెండకాయలు, చింత పండు ప్రధాన పంటలు. పరస్పర ప్రేమ, గౌరవం, అందమైన కుటుంబం.. ఆ మగువల ఆశలు! ఆ కలల్ని నిజం చేస్తామని మాటివ్వగలిగితే.. కల్యాణ ప్రాప్తిరస్తు!

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com